ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 02.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు సభ్యులు రాజ్యాంగాన్ని కాపాడాలని, పార్లమెంటు సత్ ప్రవర్తనను ఉల్లంఘించరాదని రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభ్యులను కోరారు.

2. అటల్ పెన్షన్ యోజనలో 8.34 కోట్ల మంది నమోదు చేసుకున్నారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

3. భారత్ థాయిలాండ్‌ను ఒక ముఖ్యమైన సాగర్ పొరుగు దేశంగా కాకుండా చిరకాల స్నేహితుడిగా భావిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

4. ఈ ఏడాది నవంబర్ 28 నాటికి 393 లక్షల హెక్టార్లకు పైగా రబీ పంటలు సాగు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

-------------------------

**RADHAKRISHNAN**

పార్లమెంటు సభ్యులు రాజ్యాంగాన్ని కాపాడాలని, పార్లమెంటు సత్ ప్రవర్తనను ఉల్లంఘించరాదని రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభ్యులను కోరారు. నిన్న ప్రారంభమైన శీతాకాల సమావేశాల మొదటి రోజున రాజ్య సభ చైర్మన్‌గా రాధాకృష్ణన్ మొదటిసారి సభను నిర్వహించి మాట్లాడుతూ... ప్రజల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేయడం ఎంపీల బాధ్యత అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో మాత్రమే ఒక వ్యక్తి అత్యంత వినమ్రతతో ప్రజా జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగగలరని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన సభ్యులకు ఉప రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలిపారు.

**BYTE – RADHAKRISHNAN**

**NSD**

-----------------------------

**PM-SRI LANKA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకేతో ఫోన్‌లో సంభాషించి, దిత్వా తుఫాను మృతుల పట్ల ప్రధానమంత్రి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ, ఉపశమనం అందించడంలో కొనసాగుతున్న ఆపరేషన్ సాగర్ బంధు కింద శ్రీలంకకు భారత్ నిరంతర మద్దతును ఇస్తుందని హామీ ఇచ్చారు. భారత్ మహాసాగర్ విజన్, కింద రాబోయే రోజుల్లో శ్రీలంక చేపట్టే పునరావాస చర్యల కోసం అవసరమైన సహాయాన్ని భారత్ అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఈ విపత్తు నేపథ్యంలో భారత్ అందించిన సహాయానికి అధ్యక్షుడు దిస్సనాయకే కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

-----------------------------

**ATAL PENSION YOJANA**

దేశంలో అటల్ పెన్షన్ యోజన (APY) కింద 8.34 కోట్ల మంది నమోదు చేసుకున్నారు. నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని తెలిపారు. మొత్తం చందాదారులలో మహిళలు 48 శాతం మంది ఉన్నారు. ఇందులో దేశం నలుమూలల నుంచి మహిళా లబ్ధిదారులు అత్యధికంగా ఉన్నారు.

మే 2015లో ప్రారంభించబడిన APY, పౌరులకు, ముఖ్యంగా అసంఘటిత రంగంలోని కార్మికులకు సార్వత్రిక సామాజిక భద్రతా వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారికి సేవింగ్స్ బ్యాంక్ లేదా పోస్ట్-ఆఫీస్ ఖాతా కల్పిస్తుంది. చందాదారులు 60 ఏళ్లు నిండిన తర్వాత పెన్షన్ ప్రయోజనాలను పొందుతారు. కాగా ఈ పథకం కింద 2035 నుండి ప్రయోజనాల పంపిణీ ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------------

**RS - PM VISHWAKARMA**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇప్పటి వరకు రెండు కోట్ల 72 లక్షల మంది చేతివృత్తుల వారు నమోదు చేసుకున్నారని ప్రభుత్వం తెలిపింది. 18 సాంప్రదాయ వృత్తులకు చెందిన కళాకారులకు చేతి వృత్తులవారికి పూర్తి స్థాయి సమగ్రమైన మద్దతు అందించడానికి ఐదు సంవత్సరాల కాలానికి గాను ఈ పథకాన్ని 2023లో ప్రారంభించడం జరిగిందని, రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో సూక్ష్మ, చిన్న  మధ్య తరహా పరిశ్రమల సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలియజేశారు. 23 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణను అందించామని, ఏడు లక్షల మంది లబ్ధిదారులకు 23 కోట్ల రూపాయలకు పైగా డిజిటల్ ప్రోత్సాహకాలు చెల్లించామని శోభా కరంద్లాజే చెప్పారు.

**NSD**

------------------------------

**NAVY - OPERATION DEMO**

రేపు నౌకాదళ దినోత్సవం సందర్భంగా నావికా దళ శక్తి సామర్థ్యాల ప్రదర్శనకు సంబంధించి ఏకరూప పూర్తి దుస్తుల రిహార్సల్ నిన్న సాయంత్రం తిరువనంతపురంలో జరిగింది. రేపు జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రధాన నౌకాదళ విన్యాసం రేపు సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుండి జరుగుతుంది

నిన్న సాయంత్రం శంఖుముఖంలో నిర్వహించిన రిహార్సల్ సందర్భంగా మన దేశ ప్రతిష్ఠాత్మకమైన విమాన వాహక నౌక INS విక్రాంత్ ప్రజలను ఎంతగానో ఆకర్షించింది.

**NSD**

------------------------------

**PM- KHALEDA ZIA**

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి బేగం ఖలీదా జియా ఆరోగ్యం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.  బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి ఎన్నో ఏళ్లుగా ప్రజా సేవకు పాటుపడ్డారని సామాజిక మాద్యమ పోస్ట్‌లో నరేంద్ర

మోదీ పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వస్థత కోసం భారత్ సాధ్యమైనంత మద్దతును అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి మోదీ ఆ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**JAISHANKAR - THAILAND**

భారత్ థాయిలాండ్‌ను ఒక ముఖ్యమైన సాగర్ పొరుగు దేశంగా కాకుండా చిరకాల స్నేహితుడిగా భావిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. న్యూఢిల్లీలో థాయిలాండ్ విదేశాంగ మంత్రి సిహాసక్ ఫువాంగ్‌కెట్‌కియోతో జరిగిన సమావేశంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, థాయిలాండ్ లు చారిత్రాత్మకంగా సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయని అన్నారు. భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానం, థాయిలాండ్ యాక్ట్ వెస్ట్ విధానం రెండు కూడా ఒకే రీతిన ఉన్నాయని ఆయన చెప్పారు. థాయిలాండ్ రాణి తల్లి రాణి సిరికిట్ మరణంపై విదేశాంగ మంత్రి సంతాపం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------

**RABI CROPS-NOV DATA**

ఈ ఏడాది నవంబర్ 28 నాటికి 393 లక్షల హెక్టార్లకు పైగా రబీ పంటలు సాగు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో 85.06 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పప్పుధాన్యాలు సాగు చేయగా, ఈ ఏడాది 87.01 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రబీ పంట సాగు విస్తీర్ణంపై వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ తన ప్రగతి నివేదికలో  పేర్కొంది. శ్రీ అన్నా, ముతక తృణధాన్యాలను గత ఏడాది నవంబర్‌లో 26.58 లక్షల హెక్టార్లు సాగు చేయగా, ఈ ఏడాది నవంబర్ లో 29.06 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. నూనెగింజల సాగు విస్తీర్ణం 80.53 లక్షల హెక్టార్లకు పైగా ఉంది.

**NSD**

-----------------------------

**INDIA CHAIR IDEA**

అంతర్జాతీయ ప్రజాస్వామ్యం, ఎన్నికల సహాయ సంస్థ (ఇంటర్నేషనల్ ఐడియా) సభకు అధ్యక్షత వహించడానికి మన దేశాన్ని తొలిసారిగా ఆహ్వానించారు. భారత్ తరపున, భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రేపు స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జరిగే అంతర్జాతీయ ఐడియా సభకు అధ్యక్షత వహిస్తారు. భారత్ అధ్యక్షత వహించడం గురించి, భారత్ లో ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించడం అనే అంశం ఈనాడు ప్రపంచం మొత్తం గుర్తించిందని సిఇసి జ్ఞానేష్ కుమార్ అన్నారు. భారత పౌరులందరికి ఎన్నికల సిబ్బందికి ఇది చాలా గర్వకారణమైన విషయమని ఆయన అన్నారు.

**BYTE - CEC జ్ఞానేష్ కుమార్**

**NSD**

-----------------------------

**REV. PM EXCELLENCE AWARDS**

ప్రాజెక్టుల అమలుకు లేదా ప్రజా సంక్షేమానికి సంబంధించిన ఏ రంగంలోనైనా వనరుల అంతరాలను తగ్గించడానికి ఉపయోగించడానికి నిధులిచ్చే  ప్రధానమంత్రి అవార్డుల కోసం ఈ సంవత్సరం 2035 నామినేషన్లు వచ్చాయని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా సివిల్ సర్వెంట్ల సహకారాన్ని గుర్తించడం ఈ అవార్డుల లక్ష్యం అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ట్రోఫీ, స్క్రోల్, 20 లక్షల రూపాయల ప్రోత్సాహకాన్ని ఈ అవార్డుల  కింద ఇస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 21న న్యూఢిల్లీలో సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

**NSD**

-----------------------------

**PARLIAMENT STORY**

కెన్-బెట్వా నది అనుసంధానం జాతీయ ప్రాముఖ్యత కలిగిన బహుళార్ధసాధక ప్రాజెక్టు అని కేంద్ర పర్యావరణ, అటవీ  వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. ఈ ప్రాజెక్టు కింద 10 లక్షల 62 వేల హెక్టార్ల భూమి సాగు అవుతుందని  అన్నారు. లోకసభలో

ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ ప్రాజెక్టు కింద 103 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించడం జరుగుతుందని, వీటిలో 27 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కూడా ఉంటుందని మంత్రి చెప్పారు.

**NSD**

-----------------------------

**GAURAV EP-I**
**01.12.2025**
**RABI CROPS-NOV DATA**

The government said that Rabi crops have been sown across over 393 lakh hectare area as of the 28th of November, this year. The Ministry of Agriculture in a statement said that over 87.01 lakh hectare area coverage under Pulses has been reported compared to 85.06 lakh hectare area during the corresponding period of last year. The Department of Agriculture and Farmers' Welfare today released the progress report on area coverage under Rabi crop. Shri Anna and Coarse Cereals were cultivated in more than 29.06 lakh hectares, compared to 26.58 lakh in November last year. The area sown with Oilseeds crossed over 80.53 lakh hectares.

**PRIYA/2031 HRS**

**SHUKLA MP-I 02.12.2025**
**INDIA CHAIR IDEA**

India has been invited for the first time to chair the International Institute for Democracy and Electoral Assistance (International IDEA). On behalf of India, Chief Election Commissioner (CEC) Gyanesh Kumar will assume the Chairship of International IDEA at Stockholm in Sweden tomorrow. Over India's chairship, CEC Gyanesh Kumar said that today entire world knows and acknowledges the successful conduct of free, fair and transparent elections in India. He further said that it is a moment of great pride for all the citizens and election workers of India.

**[BYTE - CEC GYANESH KUMAR https://x.com/ECISVEEP/status/1995469830309167142]**

Established in 1995, International IDEA, is an inter-governmental organisation with a current membership of 37 countries, including United States and Japan as Observers. International IDEA also holds an observer status in the United Nations General Assembly since 2003. India is a founding member of International IDEA and has participated actively in governance processes and collaborated on electoral research, capacity building and training programmes.

**CHIRAG/ANI/NET/0517**

**SHUKLA** **MP-I**
**02.12.2025**

**ATAL PENSION YOJANA**

The Atal Pension Yojana (APY) has crossed 8.34 crore enrolments. This was stated by Finance Minister Nirmala Sitharaman in a reply to a question in Lok Sabha yesterday. Women constitute 48 percent of the total subscribers, reflecting significant participation from female beneficiaries across the country.

Launched in May 2015, APY aims to build a universal social security system for citizens, particularly workers in the unorganised sector. The scheme is open to individuals aged 18 to 40 years who have a savings bank or post-office account. Subscribers receive pension benefits after turning 60, and benefits are expected to begin disbursal from 2035 onward.

The Finance Minister informed the House that multiple initiatives by the Government and the Pension Fund Regulatory and Development Authority (PFRDA) have accelerated awareness and adoption of the scheme. These include regular advertisements across print, electronic and social media, availability of scheme brochures in 13 vernacular languages, and virtual capacity-building programmes for banking correspondents, self-help groups and other field personnel.

Awareness campaigns have also been supported by several institutions including NABARD, NCFE, National Rural Livelihood Mission and State Rural Livelihood Missions. In addition, digital channels such as internet banking, mobile apps and bank portals have eased online

onboarding for APY subscribers.

The scheme is being implemented through the Department of Posts and a wide network of banks — including public sector banks, private banks, regional rural banks, small finance banks and cooperative banks — registered as Points of Presence under PFRDA. Financial inclusion drives aimed at pension saturation were recently held nationwide in partnership with banks and state-level banking committees.

**DD NEWS/PIB/0507**

**SHUKLA::ANJALI MP-I 02.12.2025**

**NAVY - OPERATION DEMO**

In connection with Naval Day, the full dress rehearsal for tomorrow's naval power display was held yesterday evening in Thiruvananthapuram. The main Naval exercise, with President Droupadi Murmu as chief guest, will take place tomorrow from 4:30 PM onward. More from our correspondent:

**[V/C - SMITHY M. PALLURUTHY]**

***The pride of the nation, INS Vikrant, drew the most public attention during the full dress rehearsal conducted on Monday evening at Shankhumukham. Excitement soared as fighter aircraft took off from the aircraft carrier, captivating the large crowd that had gathered to witness the rehearsal. Another highlight that received loud applause was the demonstration of rescue and defense operations carried out during a mock ship-wreck situation. Navy personnel descended from a helicopter using ropes, reaching rescue boats and proceeding to the ship to perform evacuation procedures. The sequence was presented so realistically that it resembled an actual emergency operation.Following the impressive display of sailboats and fighter jet manoeuvres, the event concluded with the Naval parade, showcasing the discipline and strength of the Indian Navy.The grand Naval Day power display will be held tomorrow in the presence of President Droupadi Murmu.Smithy M Palluruthy, Akashvani News, Thiruvananthapuram***

**SMITHY M**

**PALLURUTHY,THIRUVANANTHAPURAM,MAIL/0537**

**SHUKLA MP-I**
**02.12.2025**
**PM-SRI LANKA**

Prime Minister Narendra Modi held a telephonic conversation with the President of Sri Lanka Anura Kumara Dissanayake yesterday and assured him India's continued support to Sri Lanka under the ongoing Operation Sagar Bandhu in providing rescue and relief to distressed persons. Mr Modi assured that India, in line with its Vision MAHASAGAR and its established position as the First Responder, will continue to extend all necessary assistance in the coming days as Sri Lanka undertakes rehabilitation efforts, resumes public services, and works toward restoring livelihoods across the impacted regions. During the conversation, President Dissanayake also conveyed his deep gratitude for India's assistance in the wake of the disaster and appreciated the swift deployment of rescue teams and relief material. He also conveyed the appreciation of the people of Sri Lanka for India's timely and effective response efforts. The Prime Minister also expressed his condolences on the loss of lives and widespread devastation in Sri Lanka in the wake of Cyclone Ditwah. He conveyed that the people of India stand in firm solidarity and support with the people of Sri Lanka in this hour of need.

**CB/SAKLEN/0422**

**SHUKLA MP-I 02.12.2025**

**PM- KHALEDA ZIA**

Prime Minister Narendra Modi has expressed concern over the health of Bangladesh's former prime minister Begum Khaleda Zia and extended his prayers and wishes for her speedy recovery. In a social media post, Mr Modi said, the former Bangladesh Prime Minister has contributed to the country's public life for many years. Prime Minister Modi added that India stands ready to extend all possible support, in whatever way it can.

**CB/ARZOO/0400**

**GAURAV EP I 01-12-2025**

**JAISHANKAR - THAILAND**

External Affairs Minister Dr S Jaishankar today said India values Thailand as a long time friend apart from being an important maritime neighbour. In his opening remarks at meeting with his Thailand counerpart Sihasak Phuangketkeow in New Delhi, Dr Jaishankar said India and Thailand have historically shared close and friendly ties. He highlighted that India's 'Act East' Policy has found a match in Thailand's Act West Policy. The External Affairs Minister expressed condolences on the passing away of Queen Mother of Thailand, Queen Sirikit. He opined that a regular exchange of views on pressing issues is very useful given the rapidly evolving geo-political and geo-economic environment which impacts both India and Thailand. India-Thailand ties were elevated to a Strategic Partnership during the visit of Prime Minister Narendra Modi to Bangkok in April this year for the BIMSTEC Summit and for his Official Visit. Several agreements including in the fields of handloom and handicrafts, digital technologies, MSMEs, and maritime heritage were signed on that occasion.

**<><>Suparna/2057 hrs**

**GAURAV EP-I**

**01-12-2025**

**REV. PM EXCELLENCE AWARDS**

**The Ministry of Personnel, Public Grievances and Pensions said that 2035 nominations were received under Prime Minister's Awards this year.** The Ministry added that the awards aim to recognize the contribution of civil servants across the country. It further said that the PM's Awards will consist of Trophy, Scroll and an incentive of twenty lakh rupees to be utilized for implementation of projects or bridging resource gaps in any area of public welfare. The awards are scheduled to be conferred by the Prime Minister on 21st April next year on the occasion of Civil Services Day in New Delhi.

**<><>NITIKA/DRISHTI/SHIVANG/2031 HRS**